ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 10.02.2025 సమయం. 18.10 గంటలు

**ముఖ్యాంశాలు**

1. పరీక్షలకు ఒత్తిడి లేకుండా సిద్ధమవ్వాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరీక్షా-పే చర్చా కార్యక్రమంలో విద్యార్థులను కోరారు.
   తిరుమల-తిరుపతి దేవస్థానం లడ్డూ కల్తీ కేసులో కేంద్ర నేర పరిశోధనా సంస్థ (సిబిఐ) నలుగురిని అరెస్టు చెసింది.
2. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడగొట్టడానికి బిఆర్ఎస్, బిజెపీ పార్టీలు రహస్య ఒప్పందం కుదుర్చుకున్నాయని పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు.
3. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజల విశ్వాసం కోల్పోయిందని బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.
4. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజల విశ్వాసం కోల్పోయిందని బిఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు.

.........................................

**MAHESH GOUD**

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రహస్య పొత్తు పెట్టుకున్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈరోజు సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం

రిమ్మనగూడలో మీడియా సమావేశంలో మహేశ్‌కుమార్ మాట్లాడుతూ... ఫాంహౌస్‌కే పరిమితమైన మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రతిపక్ష నేత హోదాలో ఎందుకు కొనసాగుతున్నారని ప్రశ్నించారు. ప్రజా సమస్యలకు దూరంగా విలాసవంతమైన జీవనశైలిని అనుభవిస్తున్న చంద్రశేఖరరావు గజ్వేల్ ప్రజలను విస్మరించారని ఆరోపించారు. ప్రజల సమస్యలపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ వారు తాజా కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి సాధించిన ప్రత్యేక కేటాయింపులు ఏమి లేవని మహేశ్ కుమార్ విమర్శించారు.

PTC/SDPT

ఎమ్మెల్సీ

వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా మొత్తం 23 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు సమర్పించారు. నిన్నటి వరకు 18 మంది 23 సెట్ల నామినేషన్లను సమర్పించగా ఈ ఒక్క రోజే 27 సెట్ల నామినేషన్లు దాఖలయ్యాయనీ రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. చివరిరోజు కావడంతో అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ ప్రక్రియను కొనసాగించారు. రేపు ఉదయం 11 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన ఉంటుందని నల్లగొండ జిల్లా కలెక్టర్, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి తెలిపారు. .....పీటీసీ నల్లగొండ

**ముఖ్యమంత్రి**

చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై జరిగిన దాడిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖండించారు. రంగరాజన్‌కు ముఖ్యమంత్రి ఫోన్ చేసి పరామర్శించారు. రాష్ట్రంలో ఎలాంటి దాడులను సహించేది లేదని, దాడికి పాల్పడినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. .....పీటీసీ

**KTR**

చిల్కూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు సీఎస్. రంగరాజన్‌పై జరిగిన దాడిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయనడానికి ఈ ఘటన అద్దం పడుతుందని అభివర్ణించారు. గాయపడిన రంగరాజన్ ను తారకరామారావు పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. రంగరాజన్‌పై శుక్రవారం కొంతమంది దాడి చేసిన సంగతి తెలిసిందే.

Midday

**MAHAKUMBH**

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈరోజు ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాలో పుణ్యస్నానం ఆచరించారు. రాష్ట్ర ప్రజలు, ప్రభుత్వం సంక్షేమం కోసం ప్రార్థించినట్లు చెప్పారు. పవిత్ర స్నానాల్లో కోట్లాది మంది యాత్రికులు పొందినట్లే తనలోనూ భక్తిభావం, లోతైన ఆధ్యాత్మిక అనుభూతి కలిగిందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.

**SC- MLA**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హతపై విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది. ఎమ్మెల్యేల అనర్హత వేటుపై అసెంబ్లీ స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారక రామారావు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసును జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారిస్తోంది. స్పీకర్ నుండి సమాచారం పొందడానికి అదనపు సమయం కేటాయించాలని అసెంబ్లీ కార్యదర్శి తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ధర్మాసనాన్ని కోరారు.

Desk

**కేటీఆర్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు అన్నారు. కొడంగల్ శాసనసభ స్థానానికి రాజీనామా చేసి ఉపఎన్నికల్లో గెలవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన సవాలు చేశారు. కొడంగల్ నియోజకవర్గ కోస్గి మండల కేంద్రంలో నిర్వహించిన రైతు నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఏడాదిగా కౌరవ పాలన నడుస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులు, మహిళలు, వృద్ధులు, యువతకు చేసిందేమీ లేదని ఆరోపించారు.

పీటీసీ మహబూబ్ నగర్

**LADDU**

తిరుమల-తిరుమతి దేవస్థానం లడ్డూ కల్తీ వ్యవహారానికి సంబంధించి కేంద్ర నేర పరిశోధక సంస్థ (సిబిఐ) నలుగురిని అరెస్టు చేసింది. వారిని నిన్న అరెస్టు చేసి తిరుపతి కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం జ్యుడిషియల్ కస్టడీ విధించింది. కాగా నిందితుల్లో బోలే బాబా డెయిరీ మాజీ డైరెక్టర్లు, విపిన్ జైన్, పోమిల్ జైన్, వైష్ణవి డెయిరీ కి చెందిన అపూర్వ చౌడా, ఎఆర్ డెయిరీ నుంచి రాజు శేఖరన్ ఉన్నారు. ఈ పాడి పరిశ్రమలన్నీ తమిళనాడులో ఉన్నాయి. ఈ లడ్డూల్లో పశు కొవ్వు పదార్థాలున్నట్లు అనుమానించడంతో సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ ను గత సంవత్సరం నవంబర్ లో ఏర్పాటు చేసింది.

**Desk**

**PREZ – UNANI DAY**

యునాని దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు కొత్త ఢిల్లీలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కూడా పాల్గొంటారు. ప్రముఖ యునాని వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు హకీమ్ అజ్మల్ ఖాన్ జయంతిని పురస్కరించుకుని

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 11వ తేదీని యునానీ దినోత్సవంగా జరుపుకుంటారు. "యునాని వైద్యంలో సమగ్ర ఆరోగ్య పరిష్కారాలు- యునాని మందుల్లో నూతన ఆవిష్కరణలు' - ఒక మార్గం" అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును యునాని వైద్య కేంద్ర పరిశోధనా మండలి సంస్థ, ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ప్రధాన పరిశోధన మండలి నిర్వహిస్తోంది. ప్రపంచ ఆరోగ్యం, శ్రేయస్సును పెంపొందించడంలో యునాని మెడిసిన్ కీలక పాత్రను పోషిస్తోంది.

Nsd

**RS- BUDGET**

2025-26 కేంద్ర బడ్జెట్‌పై రాజ్యసభలో ఈరోజు చర్చను చేపట్టారు. చర్చను ప్రారంభిస్తూ కాంగ్రెస్ సభ్యుడు పి.చిదంబరం ప్రస్తుత పాలనలో జిడిపిలో దేశ తయారీ రంగం వాటా పడిపోయిందని అన్నారు. ఆర్థిక సర్వే 2025ని చిదంబరం ఉటంకిస్తూ, 2014లో తయారీ రంగం వాటా 15.07 శాతం ఉండగా, 2019లో అది 13.46 శాతానికి, 2023లో 12.93 శాతానికి పడిపోయిందని ఆరోపించారు. ప్రభుత్వం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలు, మ్యాన్యుఫ్యాచరింగ్ రంగం అంతా వైఫల్యాలేనని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యుల ఆరోపణలపై సభా నాయకుడు జెపి నడ్డా స్పందిస్తూ, మ్యాన్యుఫ్యాచరింగ్ తో సహా వివిధ రంగాలలో ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యలను వివరించారు. వలసదారులను వెనక్కి పంపించడంలో అనుసరించిన ప్రమాణాలు SOPలు 2012 నుండి ఆచరణలో ఉన్నాయని, ఆయన స్పష్టం చేశారు. చర్చలో పాల్గొన్న బిజెపికి చెందిన దినేష్ శర్మ మాట్లాడుతూ, ఈ బడ్జెట్‌లో మహిళలు సమాజంలోని ఇతర అట్టడుగు వర్గాల సాధికారత కోసం ప్రత్యేక కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. చర్చ కొనసాగుతోంది

Nsd

**KAVITHA**

బీసీ జనాభా లెక్కలను కులాల వారీగా వెల్లడించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులాల వారీగా జనాభా లెక్కలను బయటపెట్టడానికి ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు.ఈరోజు జగిత్యాలలో విలేకరుల

సమావేశంలో కవిత మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బీసీ వర్గాలను తప్పుదోవ పట్టిస్తోందని, బీసీ జనాభా గణన శాస్త్రీయంగా జరగలేదని విమర్శించారు. బీసీ బిల్లును అసెంబ్లీలో ఎప్పుడు పెడతారో ముఖ్యమంత్రి వెల్లడించాలని కవిత డిమాండ్ చేశారు. బిసి లెక్కల విషయంలో కోర్టులో న్యాయపరమైన సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ కుల సంఘాలతో పాటు న్యాయ నిపుణులతో చర్చలు జరపాలని ఆమె కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని ఆమె తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం తరహాలో బిసిల కోసం మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని కవిత బిసిలకు పిలుపునిచ్చారు. PTC/JGL

**ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపు**

రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సన్ సిటీలో ఫుట్ పాత్ ఆక్రమణలను అధికారులు పోలీస్ బందోబస్తు నడుమ తొలగిస్తున్నారు. ఫుట్ పాత్ లను ఇష్టారాజ్యంగా ఆక్రమించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు అధికం కావడంతో మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగిస్తున్నారు. గొడవలకు తావు లేకుండా ముందస్తుగా రాజేంద్రనగర్ పోలీసులను భారీగా మొహరించారు. పిటిసి, రంగారెడ్డి జిల్లా

**పెద్దపల్లి**

పెద్దపల్లి జిల్లాలో భూగర్భ జలాల నాణ్యతను పరీక్షించి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను కోరారు. నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు కింద భూగర్భ జలాల నాణ్యత విశ్లేషణ కోసం భూగర్భ జలాల శాఖ ఆధ్వర్యంలో సంచార నాణ్యత ప్రయోగశాలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. రామగుండం పరిసర ప్రాంతాలు, ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రాంతంలో భూగర్భ జలాల నాణ్యత పై అధ్యయనం చేసి నివేదికలను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పీటీసీ

**యాదాద్రి భువనగిరి**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట ఆలయ కొండపైకి వాహన ప్రవేశ రుసుము వసూలు చేసే రికార్డ్ అసిస్టెంట్ నర్సింగ్ రావు ను ఆలయ ఈఓ భాస్కర్ రావు సస్పెండ్ చేశారు. దేవస్థానానికి వాహన ప్రవేశ రుసుము చెల్లింపు లో అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించి సస్పెండ్ చేసినట్టు ఈఓ ఒక ప్రకటనలో తెలిపారు.

పీ టీ సీ

**SANGAREDDY**

సంగారెడ్డి జిల్లా జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని పురాతన దేవాలయం శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం, రామాలయాలల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దర్శనం చేసుకున్నారు. ఈ సంధర్భంగా దేవాలయం లో ఏర్పాటు చేసిన పూజ కార్యక్రమాల్లో మంత్రి పాల్గోన్నారు.

పీ టీ సీ

**AERO INDIA**

బెంగుళూరులోని యెలహంక వైమానిక స్థావరంలో 15వ ఎడిషన్, ఏరో ఇండియా ప్రదర్శనను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ప్రారంభించారు. ఆసియాలోనే ప్రధానమైన ఏరోస్పేస్, డిఫెన్స్ ఎగ్జిబిషన్ గా ఇది ప్రసిద్ధి చెందింది. కోట్ల అవకాశాలకు మార్గం' అనే ఇతివృత్తంతో, ఐదు రోజుల పాటు జరిగే ఆసియాలోనే పెద్దదైన ఈ ప్రదర్శనలో ప్రముఖ ప్రపంచ ఏరోస్పేస్ సంస్థలు అత్యాధునిక ఉత్పత్తులతోపాటు రాఫెల్, తేజాస్ విమానాలు స్వదేశీ ఆవిష్కరణలను ప్రదర్శిస్తారని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభోపన్యాసం చేస్తూ... రక్షణ ఉత్పత్తిలో మన శక్తి, సుస్థిరత కు ప్రతిబింబంగా ప్రదర్శన వుందని పేర్కొన్నారు. 'ఆత్మనిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్' అనే మనదేశ విజన్ కు అనుగుణంగా, ఏరో ఇండియా 2025 ప్రదర్శన జరుగుతుందని రక్షణశాఖ మంత్రి తెలిపారు.

Nsd

## PARIKSHA PE CHARCHA

ఈ రోజు జరిగిన పరీక్ష పే చర్చా కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మట్లాడుతూ తృణ ధాన్యాలు, కూరగాయలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని స్పష్టం చేశారు. పరీక్షల సమయంలో విద్యార్థులలో మానసిక వత్తిడిని తగ్గించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ప్రతి సంవత్సరం ప్రధానమంత్రి నిర్వహించే పరీక్ష పే చర్చ కార్యక్రమం 8వ సంచిక ఈరోజు కొత్త ఢిల్లీలోని భారత్ మంటపంలో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల్లో ఒత్తిడిని అధిగమించడంపై ప్రసంగించారు. తక్కువ మార్కులు, గ్రేడ్ లు ఇంటిలో ఉద్రిక్తతను సృష్టిస్తాయి. కనుక ఒత్తిడిని ఎలా అధిగమించాలో ఆయన సూచనలు చేశారు. పౌష్టికాహారంపై నిద్ర ఆధారపడి ఉంటుందని అన్నారు. నిద్ర ఆశ్యకత గురించి వైద్య శాస్త్రం స్పష్టం చేస్తుందని అన్నారు. ఉదయం పూట సూర్య రశ్మిలో విద్యార్థులు సమయం గడపాలని ప్రధానమంత్రి కోరారు. **బైట్ .....**

కాగా తెలంగాణ కు చెందిన అలివేల సాయితేజా ప్రధానమంత్రితో పరీక్షలపై మాట్లాడారు. పరీక్షలు విజయవంతంగా రాయటానికి ప్రధానమంత్రి చెప్పిన మాటలు ఎంతో స్ఫూర్తిని నింపాయని అన్నారు.

**NSD**



**MAHESH GOUD:** Telangana Pradesh Congress Committee (TPCC) President and MLC Mahesh Kumar Goud alleged that the Bharat Rashtra Samithi party (BRS) and the Bharatiya Janata Party (BJP) have formed a secret alliance to influence upcoming MLC elections. Addressing a media conference at Rimmanaguda in Gajwel constituency in Siddipet today, Mahesh Kumar questioned why former Chief Minister Chandrashekar Rao who confines to his farmhouse, continues to hold Opposition leader status. He accused Chandrashekar Rao of neglecting the people of Gajwel while enjoying a luxurious lifestyle away

from public concerns. He asked “why is he not responding to people's issues?". He further alleged that the BRS and BJP have entered into a secret compromise to weaken Congress candidates in the MLC elections. He pointed out that despite having eight BJP Members of Parliament (MPs) from Telangana, the funds allocated to State in the latest budget were meagre. PTC/SDPT 13

**KTR:** BRS Working President Taraka Rama Rao has strongly condemned attack on Chilkur Balaji Temple Chief Priest CS Rangarajan. He described the incident as a reflection of the law and order deterioration in the State. He visited the injured priest and assured full support from his party. He demanded those responsible for the attack be punished irrespective of their affiliations or motives. It may be noted Rangarajan was attacked by a group of individuals on Friday. MIDDAY 6

**MAHAKUMBH:** State Roads and Buildings Minister Komatireddy Venkat Reddy today took a holy dip at the ongoing Maha Kumbh in Prayagraj. He said that he prayed for the welfare of the people of the State and its government. He also said that it was a deep spiritual experience that filled him with devotion just like the crores of pilgrims who participated. X 5

**SC-MLA:**The Supreme Court has deferred the hearing on disqualification of BRS MLAs. BRS working president K.T. Rama Rao filed a petition in the apex court, alleging a delay in Assembly Speaker’s decision on the disqualification of MLAs. The case was heard by a bench led by Justice Gavai. The Senior advocate Mukul Rohatgi, representing Assembly secretary, requested additional time to obtain information from Speaker. The bench, however, questioned prolonged delay and asked as to how much more time do Assembly secretary need?". The hearing was deferred to February 18. DESK 8



**LADDU:** In Andhra Pradesh Four people were arrested by the CBI in connection with the Tirupati -Tirumala temple laddoo adulteration issue. They were arrested

late yesterday night and were produced before a court in Tirupati. They were remanded in judicial custody. Those arrested were Vipin Jain and Pomil Jain, former Directors of Bhole Baba Dairy, Apoorva Chawda from Vaishnavi Dairy and Raju Rajasekharan from AR Dairy located at Dindigul district of Tamil Nadu which supplied ghee to the Tirumala temple for preparations of laddoos. The arrests followed after a controversy arose over presence of animal fats in the laddoos following which Supreme Court constituted a five-member Special Investigation Team (SIT) in November last year to probe. DESK 10

**PREZ - UNANI DAY:** President Droupadi Murmu will inaugurate the two-day International Conference on Unani Day tomorrow in New Delhi. Union Minister of Science and Technology Dr. Jitendra Singh will also be present. The 11th of February is celebrated as Unani Day every year, celebrating birth anniversary of eminent Unani physician and freedom fighter Hakim Ajmal Khan. The Central Council for Research in Unani Medicine of Ministry of Ayush is hosting two day Conference on "Innovations in Unani Medicine for Integrative Health Solutions - A Way Forward". It will be a platform for dialogue, collaboration, and knowledge exchange, aiming to highlight the pivotal role of Unani Medicine in the promotion of global health and well-being. NSD 10

**RS-BUDGET:** The Rajya Sabha today took up discussion on General Budget 2025-26. Initiating the discussion, P Chidamabaram of Congress said the share of the country's manufacturing in the GDP has fallen under the current regime. Chidamabaram while quoting economic survey 2025, said in 2014, the share of manufacturing was 15.07 per cent but in 2019, it fell to 13.46 per cent and to 12.93 per cent in 2023. He alleged that both production linked incentives and manufacturing are failures of the government. Responding to the Congress members' allegations, Leader of the House J P Nadda listed several measures taken up by the government in different sectors including manufacturing. He clarified that the SOPs followed in deportation of immigrants are in practice from 2012 and provide for the use of restraints. Participating in the discussion, Dinesh Sharma of

the BJP said this budget has special provisions for empowerment of women and other marginalised sections of the society. The discussion is underway. NSD 13



**KAVITHA:** BRS MLC Kavitha demanded the State Government to reveal the caste wise statistics of the BC census. She asked why the State government was scared of revealing caste wise statistics of census. Addressing a press conference in Jagtial today, Kavitha said the State government is misleading BC community and added the BC census was not done scienctically. Kavitha wanted the Chief minister to reveal when the BC Bill would be placed in the Assembly. She also wanted Chief Minister Revanth Reddy to hold talks with various caste organisations as well legal experts since there was a possibility of legal problems coming up in the court. The BRS fight would continue till the 42 per cent reservations were provided to BCs, she said. She called upon the community people to be ready for another agitation like the separate Statehood movement. PTC/JGL 11

**EC TRAINING:** As part of preparations for upcoming local body elections, a district-level master training program was organized for mandal-level master trainers at IDOC National Informatics Center today in which Wanaparty District Collector and Additional Collector Local Bodies Sanchit Gangwar participated. Speaking on the occasion, the Collector said rules and regulations given by Election Commission should be strictly followed in the conduct of elections and that the polling staff should not be allowed to act as they please. **PTC/WPY 7**

**AERO INDIA:** Defence Minister Rajnath Singh today inaugurated the 15th edition of Aero India, Asia's premier aerospace and defence exhibition at the Yelahanka Air Force Station in Bengaluru. With the theme 'The Runway to a Billion Opportunities', the five-day event will showcase India's indigenous

innovations, including Rafale and Tejas aircraft, alongside state-of-the-art products from leading global aerospace firms, officials said. In his inaugural address Rajnath Singh termed Asia's biggest show in Aerospace as a reflection of our strength and resilience in defense production. In alignment with the 'Aatmanirbhar Bharat' and 'Make in India, Make for the World' vision, Aero India 2025 aims to foster international collaborations to accelerate indigenisation efforts, contributing to the Union Government's resolve of making India a developed nation by 2047, they added. NSD 12



**HEADLINES**

1. Prime Minister Narendra Modi in his Pariksha Pe Charcha programme advised students to prepare without stressing over this pressure and to keep challenging themselves.
2. In Andhra Pradesh four people were arrested by the CBI in connection with the Tirupati -Tirumala temple laddoo adulteration issue.
3. TPCC President and MLC Mahesh Kumar Goud alleges Bharat Rashtra Samithi party (BRS) and the Bharatiya Janata Party (BJP) formed a secret alliance to influence upcoming MLC elections.
4. BRS MLC Kavitha demands the State Government to reveal the caste wise statistics of the BC census.

**ORDER**

PARIKSHA PE CHARCHA – LADDU – MAHESH GOUD – MAHAKUMBH – PREZ UNANI DAY

**BREAK -** RS BUDGET – AERO INDIA – KAVITHA – KTR – EC TRAINING – OTHER ITEMS IF ANY

**PARIKSHA PE CHARCHA:**Prime Minister Narendra Modi has highlighted the importance of millets and vegetables. He was interacting with students in the eighth edition of the popular interactive program 'Pariksha Pe Charcha' in New Delhi. In a video released today, the Prime Minister addressed students on how to overcome stress and anxiety during exams. He emphasised the importance of nutrition and wellness stating that absence of illness does not equate to being healthy. The Prime Minister also pointed out that sleep is dependent on nutrition, highlighting that medical science recognizes the importance of sleep. He encouraged students to spend time in the morning sun. He also gave tips to students on mastering pressure, acknowledging that low grades often create a tense environment at home. He advised students to prepare without stressing over this pressure and to keep challenging themselves.**(BYTE-PM)** During an interaction, Aluvela Saiteja, a student from Telangana said that the Prime Minister’s words were inspiring and would be helpful for him during the exams. NSD 14